Namasthe Telangana Dt 01/12/17.




**పర్యావరణానికి హాని లేని ప్రయాణం**

మెట్రో రైల్‌లో ప్రయాణించడం కొత్త అనుభూతిని ఇచ్చింది. బస్సు, రైలు, ప్రయాణం కంటే మెట్రో రైల్‌లో ప్రయాణం హాయిగా ఉంది. ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా, పర్యావరణానికి హాని కలుగకుండా ప్రజలకు సుఖవంతమైన ప్రయాణం అందుబాటులోకి రావడం సంతోషకరం. నగరంలో మెట్రో రైల్ సేవలు విస్తృతం చేస్తే ట్రాఫిక్ సమస్యలు తగ్గే అవకాశాలున్నాయి.

-రవీందర్‌రెడ్డి, కేపీహెచ్‌బీ కాలనీ



**హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖ్యాతి..**

హైదరాబాద్‌కు అంతర్జాతీయ ఖ్యాతి లభించింది. మెరుగైన రవాణా వ్యవస్థ అందుబాటులోకి రావడం గొప్ప విషయం. విద్యార్థులు, ఉద్యోగులతో పాటు అన్ని వర్గాల ప్రజలు మెట్రో రైలు సేవలను ఉపయోగించుకునే సౌలభ్యం కలిగింది. నగరంలో ట్రాఫిక్ కష్టాల నుంచి ఉపశమనం కలుగుతుంది.

- ప్రదీప్, జహీరాబాద్






**టోకెన్ విధానం బాగుంది**

ఫ్రెండ్స్‌తో రైలులో భరత్‌నగర్ నుంచి మియాపూర్ వరకు ప్రయాణం చేశాం. తిరిగి అక్కడి నుంచి భరత్‌నగర్ చేరుకున్నాం. స్టేషన్‌లో కాగితపు టికెట్‌కు బదులు కొత్తగా టోకెన్ విధానాన్ని ప్రవేశ పెట్టడం నచ్చింది. తీసుకున్న టోకెన్‌ను ఎంట్రీ వద్ద స్వైప్ చేస్తేనే ముందుకు వెళ్లడానికి వీలుంటుంది. టోకెన్ స్వైప్ చేసి మూడు సెకన్ల లోపే ముందుకు సాగాలి లేకుంటే తిరిగి లాక్ పడుతుంది.

-పి. శివాజీ, ఫతేనగర్



**మధురానుభూతి..**

కుటుంబంతో ప్రయాణిస్తుంటే మధురానుభూతి కలిగింది. అందరికీ నచ్చుతుంది. రోడ్లపై ట్రాఫిక్ తగ్గే అవకాశాలు ఉంటాయి. శబ్ద, వాయు కాలుష్యం బాధలు ఇక తగ్గినట్లే. మెట్రో స్టేషన్ల లో చేసిన కళ్లు చెదిరే ఏర్పాట్లు చేశారు. మెట్రో ప్రయాణం కూడా రద్దీ ఏర్పడే అవకాశాలు లేక పోలేదు. తక్కువ సమయంలో గమ్యస్థానాలకు చేరు కోవ డం సంతోషం.

-సముద్రాల శ్రీకాంత్, బాలానగర్






**సికింద్రాబాద్ వెళ్లేందుకు మార్గం సుగమమైంది**

వ్యాపార విధుల కోసం నిత్యం మోహన్‌నగర్ శృంగేరీ కాలనీ నుంచి సికింద్రాబాద్‌కు వెళ్తాను. ట్రాఫిక్‌లో బైక్‌పై వెళ్తే గంటకు పైగా పట్టడంతో పాటు ట్రాఫిక్ చిక్కులు అనేకముండేవి. మెట్రో రైలులో చకచకా సికింద్రాబాద్ చేరుకున్నాను. మెట్రోతో సమయం ఆదాతో పాటు సుఖంగా ప్రయాణించేందుకు అనువుగా ఉంది.

-రవికుమార్, వ్యాపారి, శృంగేరీ కాలనీ



**నాగోలు ప్రజలకు ఎంతో మేలు**

మెట్రో రైలు ద్వారా ప్రయాణం చేయడం ఎంతో మేలు. ప్రధానంగా నాగోలు పరిసర ప్రాంతాల వారికి మెట్రో రైలు అందుబాటులో ఉంది. మెట్రో స్టేషన్ చేరుకుని రైలు ఎక్కితే చాలు క్షణాల్లో గమ్యస్థానాలకు చేరుతున్నాం. తిరిగి వచ్చేందుకు కూడా మెట్రో ఎంతో మేలుగా ఉంది.

-యాదగిరి వంశరాజ్, జైపురికాలనీ






**వాహనాన్ని ఇంటి వద్దే వదిలి వెళుతూ..**

మెట్రో రైలు పట్టాలు ఎక్కిన తరువాత వ్యక్తిగత వాహనాల వాడకం ఖచ్చితంగా తగ్గుతుంది. దూర ప్రాంతాలకు వెళ్లే సమయంలో వాహనాలను ఇంటి దగ్గరే వదిలి వెళ్లాలి. దీంతో కొంత కాలినడకతో పాటు టైమ్ మేనేజ్‌మెంట్ కూడా తెలుస్తుంది. మెట్రో స్టేషన్లకు కాలి నడకన చేరుకునేంత దూరంలో ఉన్న వారు తప్పకుండా వాహనాలను ఇంటి దగ్గర వదిలేస్తే బాగుంటుంది.

- ఆకుల మహేష్, బీజేపీ నాయకులు, ఎస్‌ఆర్‌నగర్.



**సమయానికి కాలేజీకి వెళ్లొచ్చు**

మెట్రో రైలుతో సమయం వృథా కాకుండా సమయానికి కళాశాలకు వెళ్లేందుకు అవకాశం ఉంది. హయత్‌నగర్ నుంచి సికింద్రాబాద్ వైపునకు వచ్చి కళాశాలకు వెళ్లాలంటే నాలాంటి స్టూడెంట్స్‌కు ట్రాఫిక్ సమస్యతో ఎన్నో కష్టనష్టాలు ఎదురయ్యేవి. ఇప్పుడు ఆ సమస్యకు తావులేకుండా పోయింది.

-కార్తీక్, స్టూడెంట్, హయత్‌నగర్

